కూటమి ప్రభుత్వం... పాలనలో ఘోర వైఫల్యం

వైఎస్సార్‌సీపీ నాయకులు

దాచేపల్లి: పాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యమైందని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొందుగల, శ్రీనివాసపురం, దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని 18, 19 వార్డుల్లో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు వారి అభిప్రాయాలు రచ్చబండలో చెప్పారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు లేదని, కేవలం పోలీసులను అడ్డం పెట్టుకుని పరిపాలన చేస్తున్నారని ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా లేకుండా చేస్తున్నారని ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, ఎంపీపీ కందుల జాను, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వైస్ చైర్మన్లు కొమరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్ బాషా, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి, నియోజకవర్గ అధికార ప్రతినిధి షేక్ జాకీర్‌హుస్సేన్, యువజన విభాగం అధ్యక్షుడు జక్కా అశోక్, కౌన్సిలర్లు మండపాటి వీరారెడ్డి, ఈదా వెంకటరెడ్డి, నాయకులు మండపాటి కృష్ణారెడ్డి, జక్కా సాయిరాం, బొజ్జా నాగేశ్వరరావు, చలవాది రమణ, బొజ్జా కాశీరాములు, పాలకంకొండలు, తండా జిలానీ, తండా అజీజ్, తండా జానీ, ముడి విక్టర్‌పాల్, చిన్న గద్దబుడే, అబ్బిశెట్టి, మాశెట్టి కిషోర్, వడంగిపేట హుస్సేన్, మల్లెంశెట్టి కోటేశ్వరరావు, మాతంగి రాంబాబు, నాగెండ్ల బాబు, నాగెండ్ల అనిల్, కుంపటి నాగరాజు, మండపాటి సాంబశివరెడ్డి, మండపాటి వెంకట్రామిరెడ్డి, ఈదా వెంకటేశ్వరరెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మూరు లక్ష్మారెడ్డి, దారెడ్డి నరసింహారెడ్డి, సామసాని వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



శ్రీనివాసపురంలో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రైవేటీకరణ దుర్మార్గం

పిడుగురాళ్ల: పేద ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ వైద్యశాల, కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రయత్నించటం దుర్మార్గమైన చర్య అని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భవనాశి యల్లారావులు అన్నారు. పట్టణంలోని 7, 17, 18, 30 వార్డులలో బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు.. గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచనల మేరకు కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కళాశాల, వైద్యశాలలను కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రైవేటీకరణ చేస్తామనటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాలు ఎప్పుడు నిరుపేద, పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధికి పని చేయాలి కానీ వారి అభివృద్ధి కుంటుపడే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, ఉపాధ్యక్షులు కందులూరి శివయ్య, గుర్రం అప్పిరెడ్డి, ఇల్లూరి వెంకయ్య, షేక్ దరియావలి, చింతల జానకిరామయ్య, మందా సుధీర్, షేక్ యాసిన్, మైలా వెంకటరెడ్డి, చిట్టిబోయిన నరసింహారావుయాదవ్, మందా ప్రేమ్‌రాజ్, అందుగుల చరణ్, కొమ్ము కల్యాణ్, మీసాల ఆదాం, ఎం.జయరాజ్, పి.బాబురావు, వి.మాణిక్యరావు, జి.నాని, అందుగుల లక్ష్మయ్య, కందుకూరి జాను, సీహెచ్ సత్యం, కె.మరియానందం, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ జబీర్, షేక్ అజారుద్దీన్, షేక్ అబ్దుల్, షేక్ అజీజ్, షేక్ రౌఫ్, షేక్ బాజి, రమేష్, ఇంతియాజ్, మందా మోహన్, కె.రత్నబాబు, సునీల్, సీహెచ్ మరియదాసు, నూనె యాకోబు, మందా డ్యానియేలు, చికెన్ భాషా, యోహాన్, మందా జాషువా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పిడుగురాళ్లలోని కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



సంతకాలు పెడుతున్న ప్రజలు

పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



మాచవరం: పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించేందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే పేదలకు వైద్యాన్ని, పేద విద్యార్థులకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు గురజాల మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని రేగులగడ్డ, చెన్నాయపాలెం వేమవరం, గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, జెడ్పీటీసీ శివయాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ జక్కుల కొండలు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు హుస్సేనయ్య, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గుర్రం గరవారెడ్డి, మండల యూత్ కన్వీనర్ ముండ్లపాటి చిన్న ఆంజనేయులు, మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జానీ, నాయకులు అంబటి కోటయ్య, అనిల్ కుమార్, రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు కార్తిక మాస ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

ఆర్డీవో వి.మురళీకృష్ణ

గురజాల రూరల్: కార్తిక మాసం పురస్కరించుకుని చేయు ఏర్పాట్లపై గురువారం ఉదయం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని గురజాల మండలం దైద, పిడుగురాళ్ల మండలం గుత్తికొండ బిలంలో కార్తిక మాస వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. ఆయా దేవాలయాల వద్ద అధిక సంఖ్యలో భక్తులు కార్తిక స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొంటారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లపై దేవదాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు.

నిబంధనలు పాటించాలి

సీఐ భాస్కర్‌రావు

గురజాల: దీపావళి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాల నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని సీఐ భాస్కర్‌రావు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం మాట్లాడుతూ షాపులన్నీ ఒకే సముదాయంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాల వద్ద నిర్వాహకులు ఇసుక, నీరును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఫైర్, పోలీస్ అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. లైసెన్సులు లేని వారు విక్రయిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.అనంత కృష్ణ, వై.వినోద్ కుమార్ ఉన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



పిడుగురాళ్ల: ఐసీడీఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణంలోని చెరువుకట్ట బజారు 14వ సచివాలయంలో బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారంపై అంగన్‌వాడీ పిల్లలకు, తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో పి.రాజేశ్వరి, సూపర్‌వైజర్ ఎస్.నాగమణిలు మాట్లాడుతూ తల్లిదండ్రులు పౌష్టికాహారం, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అలాగే పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ అంజలి, ఏఎన్ఎం ఎం.సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు టి.లక్ష్మీదుర్గ, షేక్ హసీనా, పి.రత్నకుమారి, ఎన్.సుభాషిని, ఎస్కే పీర్ మాబుబ్బి, ఎ.భూలక్ష్మి, పి.చంద్రమ్మ, జి.అన్నమ్మ, వి.రూప, షేక్ ఖుదా జోష్ని తదితరులు పాల్గొన్నారు.

విద్యావలంటీర్లకు వేతనాలు అందజేసిన చెట్టినాడ్ సిమెంట్స్



దాచేపల్లి: మండలంలోని పెదగార్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేస్తున్న విద్యావలంటీర్ల గౌరవ వేతనాలకు రూ.5 లక్షల చెక్కును బుధవారం చెట్టినాడ్ సిమెంట్స్ యాజమాన్యం అందజేసింది. హైస్కూల్‌లో ఐదుగురు విద్యావలంటీర్లు పని చేస్తుండగా, వీరికి ప్రతి నెల రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందించేలా చెట్టినాడ్ సిమెంట్స్ యాజమాన్యం అంగీకరించింది. దీంతో పది నెలలకు సంబంధించి రూ.5 లక్షల చెక్కును ప్రధానోపాధ్యాయుడు పి.బాబుకి చెట్టినాడ్ సిమెంట్స్ ఫ్యాక్టరీ జాయింట్ ప్రెసిడెంట్ సీహెచ్ సీతారామయ్య అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ప్రతినిధులు శ్యాంప్రసాద్, బి.శ్రీనివాసరెడ్డి, ఎస్.బ్రహ్మయ్య, అన్వర్ పాల్గొన్నారు.

చెస్ అకాడమీ ప్రారంభం



పిడుగురాళ్ల: చదరంగం వలన పిల్లల్లో మానసికోల్లాసం పెరుగుతుందని మాంటిస్సోరి ప్రిన్సిపల్ నిర్మల అన్నారు. పట్టణంలోని జానపాడు రోడ్డులో పల్నాడు చెస్ అకాడమీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెస్ వలన ఏకాగ్రత పెరగటంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. చదువులో కూడా చురుకుగా వ్యవహరిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ కోచ్‌లు కిరణ్, వరకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

రెంటచింతల: మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ఎస్ఐ ఎల్.సుధీర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని గోలి గ్రామంలో ఓ నివాసంపై పోలీసు సిబ్బందితో దాడి చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.5,040 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా, తెలంగాణ మద్యం విక్రయిస్తున్నా, సరఫరా చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి

వైఎస్సార్‌సీపీ నాయకులు

పిడుగురాళ్ల: అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ షేక్ జైలాబ్దిన్ అన్నారు. పట్టణంలోని హైస్కూల్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం చేసిన సేవలు నేటి తరం యువత గుర్తుంచుకోవాలన్నారు. ఎక్కడో మారుమూల గ్రామం నుంచి దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి వరకు ఎలా ఎదగాలో ఎంతో మంది యువతకు స్ఫూర్తిని నింపిన మహోన్నతమైన వ్యక్తి కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు మాదాల కిరణ్‌కుమార్, చింతా సుబ్బారెడ్డి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దరియావలి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు జబ్బీర్, మాజీ అధ్యక్షుడు బచ్చేమేస్త్రీ, ముస్లిం మైనార్టీ నాయకులు కమాన్‌కట్ల బాషా, అక్బర్, మోర్జంపాడు ఖాశీం, షేక్ సైదావలి, షేక్ కరిముల్లా, జానీమేస్త్రీ, జానిబాబు, నాయకులు గుర్రం అప్పిరెడ్డి, మైలా వెంకటరెడ్డి, కందులూరి శివయ్య, శెట్టుపల్లి పూర్ణ, కాలే మాణిక్యరావు, చింతల జానకిరామయ్య, యాసిన్‌బేగ్, నరసింహారావు, ఖాశీం, మెకానిక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కేఎస్ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో...

పట్టణ శివారు కొండమోడులోని కేఎస్ఆర్ విద్యా సంస్థలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్‌రావు మాట్లాడుతూ భారతరత్న అబ్దుల్ కలాం సామాన్య కుటుంబం నుంచి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగారని, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తి గడించారన్నారు. రాష్ట్రపతి పదవికే అబ్దుల్ కలాం వన్నె తీసుకువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సాధినేని నరసింహారావు, జె.వీరాంజనేయులు, షేక్ రజియా, టి.గోపీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం

రెంటచింతల: దేశకీర్తి ప్రతిష్టలను ప్రపంచం నలుమూలల చాటిన మహోన్నత వ్యక్తి భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అని స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.మోహన్ అన్నారు. బుధవారం కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో ప్రిన్సిపాల్ మోహన్ కలాం చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. భారతరత్నతో సహా అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులు, పురస్కారాలను అందుకున్నారని గుర్తు చేశారు. అనంతరం 2025 డీఎస్సీ ద్వారా మండలంలోని పలు గ్రామాలలో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు లేళ్ల శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు గాదెలూర్దుమర్రెడ్డి, పూజల వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాలలో కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ మోహన్



ప్రముఖ దర్శక, నిర్మాత ప్రభువును సన్మానిస్తున్న అబ్దుల్ కలాం సేవా సమితి సభ్యులు

అబ్దుల్ కలాంకు ఘన నివాళి



కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కారెంపూడి: స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ కలాం జీవిత విశేషాలను వివరించారు. కలాం జీవిత చరిత్రను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని దేశం గర్వించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

మాచర్ల: స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్‌లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పేదరికంలోనే ఉండి విద్యనభ్యసించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నిరాడంబరంగా, నిస్వార్థంగా దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కలలు కనండి.. సాకారం చేసుకోండి అన్న కలాం సూక్తులను యువత, విద్యార్థులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం స్వామి వివేకానంద సేవాశ్రమం పక్కన పేద మహిళలు, చిన్నారులకు వస్త్ర, అన్నదానం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ముత్యాల పాపిరెడ్డి, శ్రీహరి, శ్రీనివాసరావు, గుంటూరు ప్రభావతి, ఇందిరాదేవి, స్వరాజ్యం, మంగమ్మ, సుందరమ్మ, అరుణ, సేవాశ్రమంలోని వృద్ధులు, చిన్నారులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

మాచర్ల రూరల్: అతి సాధారణ కుటుంబం నుంచి దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తం చేసిన డాక్టర్ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ దర్శక నిర్మాత సీనియర్ జర్నలిస్ట్ అడెపు ప్రభు కోరారు. బుధవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని సేవాసమితి నిర్వహించిన వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అబ్దుల్ కలాం వ్యక్తిత్వం, నిజాయితీ, మేధా శక్తి నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని పయనించాలన్నారు. అబ్దుల్ కలాం సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాషావలి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాచర్ల, గురజాల, మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్, బడే జానీ, గాదె రామకృష్ణారావు, కేవీ రమణ, మన్యం పాండురంగారావు నాగర్ వలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

విజయపురిసౌత్: ఓ గొప్ప సైంటిస్టు.. గొప్ప రాష్ట్రపతి.. మంచి రచయిత.. అంతకు మించిన మార్గ నిర్దేశకుడు.. అందరికీ ఆదర్శనీయుడు.. గొప్ప దేశభక్తుడు.. మిస్సైల్ మ్యాన్‌గా దేశ చరిత్రను ప్రపంచానికి చాటిన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అని స్థానిక సాగర్ క్యాంప్–1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కలాం జయంతి వేడుకలలో ఆయన మాట్లాడారు. రామేశ్వరం పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతి భవన్ దాకా ఆయన ప్రస్థానం సాగిందన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక సాగర్ క్యాంప్–2 పాఠశాలలో కలాం జయంతి సందర్భంగా ఫ్లెటైక్ ఏవియేషన్ చైర్మన్ కెప్టెన్ మమత విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం పాల్‌రాజ్ కెప్టెన్ మమతకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజయపురిసౌత్‌లోని క్యాంప్–1 పాఠశాలలో కలాం జయంతి

శ్రీ చక్ర సిమెంట్స్‌కు బెస్ట్ క్వాలిటీ అవార్డు

కారెంపూడి: శ్రీ చక్ర సిమెంట్స్‌కు మూడవసారి బెస్ట్ క్వాలిటీ అవార్డును భారత ప్రామాణికాల సంస్థ అందించిందని శ్రీ చక్ర సిమెంట్స్ యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. వరల్డ్ స్టాండర్స్ డే సందర్భంగా దేశ ప్రామాణికాల సంస్థ శ్రీ చక్ర సిమెంట్స్‌కు అవార్డు ఇవ్వడం పట్ల యాజమాన్యం, ఫ్యాక్టరీ ప్రతినిధులు ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. అందరి సమష్టి కృషితో మార్కెటింగ్ శాఖ తోడ్పాటుతో ప్రజలకు నాణ్యమైన సిమెంట్‌ను అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. కారెంపూడి సమీపంలోని నరసింహపురిలో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించి 40 ఏళ్లు కావస్తోంది.

ఉపాధి హామీ శ్రామికులకు ఈ-కేవైసీ తప్పనిసరి



మాట్లాడుతున్న గురజాల ఏపీడీ సత్యనారాయణ

మాచర్ల రూరల్: ఉపాధి హామీ శ్రామికులకు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయాలని ఏపీడీ జి.సత్యనారాయణ అన్నారు. మండలంలో బుధవారం నిర్వహించిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలో మొత్తం 22 వేల మంది యాక్టివ్ ఉపాధి హామీ శ్రామికులకు ఈ–కేవైసీ చేయవలసి ఉండగా ఇప్పటివరకు 14 వేల మందికి చేశామన్నారు. మిగిలిన వారికి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నీటి సంరక్షణ పనులు, ఫాం పాండ్‌లు, సోక్ పిట్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు గుర్తించి ఎస్టిమేట్స్ జెనరేట్ చేయాలని ఏపీఓ నాగ శ్రీనివాస్‌ను కోరారు. కార్యక్రమంలో గురజాల క్లస్టర్ సిబ్బంది, మాచర్ల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, జేఈ గోపి పాల్గొన్నారు.

19న ఉచిత వైద్య శిబిరం

మాచర్ల: ఈ నెల 19న మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. గుంటూరుకు చెందిన లక్ష్మణ్ ఆర్థో కేర్ ఆధ్వర్యంలో ఎముకల ఆపరేషన్ ఇన్‌ఫెక్షన్, ఫెయిల్, పుట్టుకతో, యాక్సిడెంట్ వలన కాలు, చెయ్యి పొట్టి లేదా వంపులోకి వెళ్లిన వారికి ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ ఆఫీస్ పక్కన, పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపులో మందులు, ఎక్స్‌రే వైద్య పరీక్షలపై రాయితీ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 6302556406, 7799384778, 0863–7961355లను సంప్రదించాలన్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

కారెంపూడి: కారెంపూడి పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లును ఓపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ల్యాబ్‌లో వైద్య పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి, ఫార్మసీ రూములో మందుల నిల్వలను తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పనితీరు బాగానే ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. గుండెపోటు లాంటి అత్యవసర కేసులు పీహెచ్‌సీకి వచ్చినప్పుడు అందించాల్సిన ప్రాథమిక చికిత్సలపై వైద్య సిబ్బంది అవగాహన పెంచుకుని వారికి ప్రాథమిక చికిత్స అందించి దగ్గరలోని పెద్ద హాస్పటల్స్‌కు పంపాలని సూచించారు. అనంతరం మేళ్లవాగు, గరికపాడు ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ డి.హనుమ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌డీ ఉన్నూర్ బాషా, సీహెచ్‌వో మల్లయ్య పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రవి

గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ

పెదకూరపాడు: మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణపై బుధవారం డంపింగ్ యార్డు వద్ద మండలంలోని గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. పెదకూరపాడు మండల అభివృద్ధి అధికారి సాయి లీల మాట్లాడుతూ స్వచ్ఛమైన, పచ్చని గ్రామాలు లక్ష్యంగా గ్రీన్ అంబాసిడర్లు నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపదని తయారు చేసి పంచాయతీలకు ఆదాయ మార్గాలు పెంచాలని కోరారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక

క్రోసూరు: మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు ఖోఖో పోటీలలో అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మేరీసూజన్ బుధవారం తెలిపారు. తమ విద్యార్థులు ఎం.సుధీర్, డి.శివగణేష్‌లు ప్రతిభ చాటారని పేర్కొన్నారు. వారిని అభినందించారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ

సత్తెనపల్లి: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్.చంద్రకళ అన్నారు. సత్తెనపల్లి మండలం పణిదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేను పురస్కరించుకొని చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ మధ్యాహ్న భోజనం చేసేలా చూడాలన్నారు. విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు వేశామని, అధైర్య పడకుండా పాఠశాలకు పంపాలని విద్యార్థిని తల్లిదండ్రులకు ఆమె ధైర్యాన్ని నూరిపోశారు. సెమ్–2 పుస్తకాలు పంపిణీ చేశారు. అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఏసుబాబు, సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి–1 ఏ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆషా, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు హనుమంతురావు ఉన్నారు.